## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.18)జనసముద్రం న్యూస్

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ శుభంగార్డెన్స్‌లోమేడ్చల్‌మల్కాజ్‌గిరిజిల్లాగ్రామీణాభివృధి సంస్థ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి హాజరైనారు.వారితో పాటు జిల్లా కలెక్టర్ మాను చౌదరి,అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా,రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజీబ్ ఉద్దీన్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మహిళ సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు 1,79,00,000 (ఒక కోటి డెబ్బై తొమ్మిది లక్షలు),5 మండలాలలో 619 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు 38,86,20,000 (ముప్పై ఎనిమిది కోట్ల ఎనభై ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు),ఎస్ హెచ్ జి మహిళా సంఘం సభ్యురాళ్ల రుణ బీమా చెల్లింపు 3,19,916 (మూడు లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల పదహారు రూపాయలు చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డి,తోటకూర వజ్రేష్ యాదవ్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం ఇస్తున్న వడ్డీలేని రుణాలతో మహిళలు ఏ విధంగాఅభివృద్ధిచెందుతున్నారో,ఆర్థిక స్వావలంబన పొందుతున్నారో వారి మాటలను వింటే మాకే ఆశ్యర్యమేసింది.మహిళాభివృద్ధి కోసం ఇంత కంటే ఏం కావాలి.గత ప్రభుత్వం ఎంత మొత్తుకున్నా మహిళాస్వయంసహాయకసంఘాలకుడబ్బులేఇవ్వలేదు.వారికిఇన్సూరెన్స్‌డబ్బులుకూడాచెల్లించలేదు.మహిళల అభివృద్ధికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది.మహిళలను కోటీశ్వరులను చేయాలనేది ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.మహిళలకువడ్డీలేని రుణాలే కాదు,మహిళా సంఘాలకు బస్సులు,పెట్రోల్ బంకులు,సోలార్ పవర్ యూనిట్లు,మినీ గోదామ్ లు ఏర్పాటు చేసుకుని వాటితో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఇవిగాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకుఉచితప్రయాణం,ఇందిరమ్మ ఇండ్లు,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,రూ.500 లకే గ్యాస్ సిలెండర్ వంటి పథకాలను ఆడబిడ్డల పేరుమీదనే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా 18
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

సుపరిపాలనతొలిఅడుగుకార్యక్రమంద్వారకాతిరుమల లో నిర్వహించారు కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసానిచంద్రశేఖర్ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఏ ఎమ్ సి ఛైర్మెన్ బ్రహ్మరాజు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సమావేశంలో గోపాల పురం ఎమ్మెల్యే మాట్లాడుతూ
ఈ సుపరిపాలన తొలియడుగు కార్యక్రమం ప్రజా సమస్యలు,అభివృద్ధినేరుగా ప్రజలనడిగి తెలుసుకునే కార్యక్రమం అని అన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు రాష్ట్రంలో లోటు బడ్జెట్లో ఉన్న సంక్షేమం అభివృద్ధి ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తున్న సీఎం చంద్రబాబు తోనే సుపరిపాలన సాధ్యమని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వారి ఆనందం వ్యక్తంచేశారుఅనిఇదిమంచి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు.
తదుపరి మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ గోపాల పురం అభివృద్ధికి కృషి చేస్తానని నా వద్దకు వచ్చిన సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ద్వారకా తిరుమల అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

### అవినీతికి కారణమైన మాజీ మేయర్ సునీల్ రావు ఆస్తులపై ఏసీబీ దాడులు చేయాలి :- సిపిఐ డిమాండ్




కరీంనగర్(జనసముద్రం న్యూస్):

కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని, మాజీ మేయర్ సునీల్ రావు అక్రమ ఆస్తులపై ఏసీబీ అధికారులు విచారణచేయాలని కోరుతూ సిపిఐ నగరసమితిఆధ్వర్యంలోనగరపాలకసంస్థకార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నగరంలో కోట్ల రూపాయల నిధులతో జరిగిన స్మార్ట్ సిటీ పనుల్లోపూర్తిగాఅవినీతి అక్రమాలు రాజ్యమేలాయని దీనిని పట్టించుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మేయర్‌సునీల్‌రావు కొందరు బినామీ కాంట్రాక్టర్లను ఏర్పరచుకొని ఇష్టం వచ్చిన రీతిలో స్మార్ట్ సిటీ పనులలో అవినీతి అక్రమాలు ప్రోత్సహించాడని కోట్లరూపాయలప్రజాధనాన్ని దిగమింగాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుట్ పాతుల నిర్మాణం, జంక్షన్ల సుందరీకరణ, పార్కుల నిర్మాణం, రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలలో పూర్తిగా అవినీతి అక్రమాలు జరగాయని అధికారులు రాజకీయ నాయకులుఒక్కటైకరీంనగర్‌నగరాన్నిదోచుకున్నారని విమర్శించారు. సంవత్సరం కాకముందే ఫుట్ పాతుల టైల్స్ దెబ్బతిన్నాయని, రోడ్లు పగళ్ళు వచ్చాయని కాంట్రాక్టర్ పూర్తిగా నాణ్యత పాటించకపోవడం కాంట్రాక్టర్ కి వత్తాసు పలకడం వల్ల అవినీతి రాజ్యమేలిందని వెంటనే స్మార్ట్ సిటీ పనుల్లో జరిగిన అవినీతి పై విచారణ జరిపి కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి వరకు మేయర్ గా కొనసాగిన సునీల్ రావు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి జరిగిందని మేయర్ పదవి పోయిన తర్వాత గుర్తుకు రావడం సిగ్గుచేటని సునీల్ రావు మాటలు వింటుంటేదొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరించడం సరైంది కాదనిఆరోపించారు. సునీల్ రావుకు కరీంనగర్ నగరంలో బహుళ అంతస్తుల భవనం, విదేశాల్లో భవంతులుఏ విధంగా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. సునీల్ రావుకు చిత్తశుద్ధి ఉంటే తను కౌన్సిలర్ గా పోటీ చేసిన సమయంలో ఎన్నికల అపిడవిట్లో పెట్టిన ఆస్తుల వివరాలు ఇప్పుడు తన ఆస్తుల వివరాలు ప్రజలకు వివరించి తన చిత్త శుద్ధి నిరూపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్మార్ట్ సిటీలో జరిగిన అవినీతి, సునీల్ రావు అక్రమాలపై విచారణ చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని సురేందర్ రెడ్డి హెచ్చరించారు.
ఈ ధర్నాలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్,బీర్ల పద్మ, కొట్టి అంజలి,మచ్చరమేష్, ఆర్ వెంకటేష్ నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం,కె. సంతోష్ చారి, చంచల మురళి, నగునూరి రమేష్, ఎలిశెట్టి భారతి, చారి,రాము,సాంబరాజు,బెక్కంటిరమేష్, లక్ష్మీ,రజిత, సుజాత, రమ, సందీప్ రెడ్డి, రాజయ్యతదితరులు పాల్గొన్నారు.

## కొమ్మర గ్రామంలో అవినీతి అనకొండలు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై18
ద్వారకాతిరుమల మండల పరిధిని

ద్వారకా తిరుమల మండలం కొమ్మర గ్రామంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో మట్టి దగ్గర మొదలైన అవినీతి ఇళ్ల స్థలాలు పంపిణీ వరకు అంతా మాయ జరిగింది.అదే అవినీతి అనవాయితీగా కొనసాగిస్తున్న అధికారులు ఇక్కడ రైతులకు వారసత్వ అసైన్డ్ భూములను ఆన్లైన్ చేయాలంటే అధికారికి,అలాగే అన్ని పార్టీలనూ రుచి మరిగిన వ్యక్తి,నాకు అందరూ తెలుసు నేను ఏది చెబితే అది అని చెప్పకునే ఈయనకి వీళ్ళిద్దరికీ కలిపి పెద్ద మొత్తంలో ముడుపులు ఇవ్వాలి,ఇవ్వకపోతే ఆ పని జరగదు.ఏది ఎక్కడ తారుమారు చెయ్యాలి అంటే సులువుగా పని అయ్యిపోతుంది దానికి కాస్త ముడుపులు ఇస్తే కనుక కళ్ళుమూసుకొని మరి కళ్ళు తెరిచే లోన ఒక రైతు పొలం వేరొకరి పేరు మీద ఆన్లైన్ చేయిం చేస్తారు,ఇది ఎక్కడి దారుణం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే కొంతమంది భూస్వాములు చెరువులను సగానికి సగం పైగా అన్యాక్రాంతం చేసిన ఏ ఒక్క అధికారి కానీ నాయకులు ఎవ్వరు పట్టించుకోరు.అదే భూస్వాముల చేనుకు గ్రామ చెరువుల మట్టిని యదేచ్ఛగా ఈరోజు కూడా తోలడం గమనార్హం,గ్రామ చెరువుల మీద వచ్చే లీజు సొమ్ము స్వాహా..!! ఇప్పుడున్న అధికారులను విధులనుండి బహిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.!! ఈ గ్రామం లో ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిని అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదు,డ్రైనేజీలు,నీళ్లు ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో మా గ్రామ సమస్యలు నెరవేరుస్తామని చెప్పి ఏమి చేయలేదు కనుక ప్రభుత్వం మారాలీ అనుకున్నాం,టిడిపి ప్రభుత్వం వచ్చింది అయినా మా సమస్యలు అలానే ఉన్నాయి.ఇకనైనా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుత్వరగామాసమస్యలుతీర్చాలనిగ్రామస్తులు వాపోతున్నారు.







## పోలీస్ శిక్షణ కేంద్రం నిర్మాణం భూమి పూజలు పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే.



జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జులై.18.

మచిలీపట్నంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ శిక్షణా కేంద్రం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమానికి మఖ్యఅతిధిగావిచ్చేసినరాష్ట్ర హెూమ్ శాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు గారు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా డీఐజీ జీవి అశోక్ కుమార్ మరియు ఇతర శాసనసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## కొండిభ పంచాయితీ కొండిభ గ్రామంలో మాజీ సర్పంచ్ మాదాల ముసలయ్యలి అనారోగ్యంతో బాధపడుతుమృతి

### పార్థివ దేహాన్ని పంచేకప్పి నివాళులు అర్పించిన అనంతగిరి జడ్పీటిసి దీసరి గంగరాజు



జనసముద్రం న్యూస్,తేది జూలై 18అల్లూరి జిల్లా
ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ

కీర్తిశేషులు మాదాల ముసలయ్య సర్పంచ్ గా ఉన్న కాలం లో పంచాయితీ అభివృద్ధికి వారి లో ఎంతో సహాకారం అందించారు వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో అనంతగిరి సహాకార సంఘాల బ్యాంకు మాజీ చైర్మన్ గుజ్జెల.మద్దుసుదన్ , మాజీ సర్పంచ్ దురియా.సుబ్బారావు, వైస్ సర్పంచ్ ఎస్.చిన్నారావు సిపిఎం పార్టీ మండల నాయకుడు గెమ్మెల.దేవన్న , కోనేపు చిన్నారావు టిడిపి నాయకుడు కిల్లో.రాజు , గుజ్జెల.పోతురాజు గుజ్జెల. కొండప్ప, కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రశ్నించినందుకు అక్రమ కేసులు అక్రమ కేసులకు భయపడం : జిల్లా కార్యదర్శి అఖిల్



జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై18

చింతలపూడి గ్రామంలో ఉన్నటువంటి హయగ్రీవ స్కూల్ ఆవరణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, టై, బెల్ట్, యూనిఫామ్ అమ్ముతున్నారు అన్న సమాచారం తెలియడంతో మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ సమాచారం తెలియజేశాము అయినప్పటికీ ఆయన చర్యలు తీసుకోకపోవడం వలన మరసటి రోజు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) విద్యార్థి సంఘం నాయకులు బుక్స్ రూమ్ దగ్గర శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుంటే స్కూల్ యాజమాన్యం వారి డ్రైవర్స్ మరియు క్లీనర్స్ ని విద్యార్థి సంఘం నాయకులపై కి పంపించి దుర్భాషలాడించారు అనంతరం విద్యార్థి సంఘ నాయకులకు యాజమాన్యానికి మధ్య వాగ్వాదం జరిగింది అనంతరం స్కూలు యాజమాన్యం విద్యార్థి సంఘం నాయకులపై డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అక్రమంగా అన్యాయమైన కేసులు బనాయించి విద్యార్థి సంఘం నాయకులను భయపెట్టాలని వీరు చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించకూడదు అని చేస్తున్నారని ఇటువంటి కేసులకు తాము భయపడేది లేదు చెప్పారు

## నూతన తహసిల్దార్ షర్మిల ను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు



జనసముద్రం న్యూస్ జులై 18 ( పామిడి)

నూతనంగా విచ్చేసినటువంటి తహసిల్దార్ షర్మిల ని, డిప్యూటి తహసిల్దార్ రామకృష్ణ,రీ సర్వే డిప్యూటి తహసిల్దార్ సురేఖ ని పామిడి లయన్స్ క్లబ్ సభ్యులు శాలువా కప్పి పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ షర్మిల పామిడి లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. పామిడి చుట్టుపక్కల మండలాల ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని తెలిపారు, పామిడి లయన్స్ క్లబ్ కు తన వంతు సహయ సహకారాలు, ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామిడి లయన్స్ వ్యవస్థ పక అధ్యాక్షుడు. మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డా.నల్లపాటి తిరుపతి నాముడు క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ రావు ప్రధాన కార్యదర్శి పటా శ్రీనివాసులు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ డా.మురళి, జమరామరావు, డైరెక్టర్ సుహెూసే తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉత్తమ మండల వైద్యాధికారిగా,భూధాన్ మండల వైద్యాధికారిణి శ్రీవాణి

### కలెక్టర్ చే ప్రశంస పత్రము,షీల్డ్ అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.18)జనసముద్రం న్యూస్

భూదాన్ పోచంపల్లి మండల వైద్యాధికారి శ్రీవాణి జిల్లాలో ఉత్తమ వైద్యాధికారిగా జిల్లా కలెక్టర్‌హనుమంతరావుచేతులమీదుగా శ్రీవాణి ప్రశంస పత్రం,షీల్డ్ అందుకున్నారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి షీల్డ్ అందుకోవడం జరిగింది.అలాగే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల పరిధిలోని జలాల్పూర్ ఆరోగ్య ఉపకేంద్రం ఆరోగ్య కార్యకర్త సుమతి,ఆశా కార్యకర్త పద్మ ప్రశంసా పత్రాలు కలెక్టర్ చే అందుకున్నారు.

## ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను కలిసి బొకేటను అందజేసిన ఆటో యూనియన్ కమిటీ సభ్యులు

### రోడ్డు భద్రత సూచనలు తెలిపిన ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్




జనసముద్రం న్యూస్ జులై 18 ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన ఆటో యూనియన్ అధ్యక్షులు గూడెల్లి రవి ఆయన కమిటీతో గురువారం రోజున స్థానిక ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ ను కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బొకేను అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ఆర్ సి పేపర్లు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పేపర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని అలాగే మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు శనిగరం రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం సాంబరాజు, కోశాధికారి కోరే బిక్షపతి, ప్రచార కార్యదర్శి కడారి రాజు, కమిటీ సభ్యులు ఎర్ర రాజు, ముఖ్య సలహాదారులు వెంకటేష్ యాదవ్, గొడిశాల సాంబరాజు,అంబాల సతీష్,అయిత సంపత్, చిలుముల క్రాంతి, గూడాల సాయి, వాహనాదారులు తదితరులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram